ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ సంపుటి: 19 సంచిక : 124 మంగళవారం 06, జనవరి 2026 పేజీలు: 06 వెల: రూ.1
Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

# అమెరికాలో హైదరాబాద్ యువతి హత్య

**ఘాతుకానికి ఒడిగట్టిన స్నేహితుడు**
**ఆపై ఏమి తెలియనట్లు**
**ఇండియాకు మకాం**
**తమిళనాడులో నిందితుడి అరెస్ట్**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

భవిష్యత్‌పై కోటి ఆశలతో అమెరికా వెళ్లిన హైదరాబాద్ యువతి దారుణ హత్యకు గురైంది. అక్కడి పోలీసులు జరిపిన విచారణలో హతురాలి స్నేహితుడే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టుగా నిర్ధారణ అయ్యింది. అయితే, హత్య తరువాత భారత్‌కు పారిపోయి వచ్చిన నిందితుడిని ఇంటర్ పోల్ సహాయంతో తమిళనాడు రాష్ట్రంలో అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్ లాలాగూడ ప్రాంతానికి చెందిన ఆనంద్ కూతురు నిఖిత. ప్రస్తుతం మేరీల్యాండ్ కొలంబియాలో స్థిరపడ్డ నిఖిత వేద హెల్త్ అన్న సంస్థలో డేటా అండ్ స్ట్రాటజీ అనలిస్ట్‌గా ఉద్యోగం చేస్తోంది. ఇదిలా ఉండగా ..మిగతా 2లో

# మేడారం పిలుస్తోంది

**కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు**
**10 కిలోమీటర్ల మేర 4 లేన్ల రోడ్లు**
**95 శాతం అభివృద్ధి పనుల పూర్తి**
**మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో సుమారు 200 కోట్లకు పైగా ఖర్చుతో ఆధునీకరణ పనులు చేపట్టామని, ఇప్పటికే 95 శాతం పనులు పూర్తయ్యాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. సోమవారం శాసనమండలిలో మాట్లాడుతూ, రాతి కట్టడాలతో ఆధునీకరణ పనులు చేపట్టామని వివరించారు. మేడారం చుట్టుపక్కల సుమారు 10 కిలోమీటర్ల మేర 4 లేన్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని, ఆధునీకరణ పనుల కోసం 29 ఎకరాల ..మిగతా 3లో

# కవిత కొత్త పార్టీ



## పేరు తెలంగాణ జాగృతి

**ఫిబ్రవరిలో పార్టీ రిజిస్ట్రేషన్**
**ఈ ఏడాది చివరిలో ప్రకటించే అవకాశం**
**ప్రజలకు దగ్గర అయ్యేందుకే జనం బాట**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

కవిత కొత్త పార్టీ పెడుతున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు జాగృతి స్వచ్ఛంద సంస్థగానే కొనసాగుతుంది. అయితే, అదే తెలంగాణ జాగృతి పేరు మీదనే పొలిటికల్ పార్టీ రిజిస్ట్రేషన్ చేయబోతున్నారు. ఫిబ్రవరిలో పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందని సమాచారం. ఎప్పుడు పార్టీ ప్రకటన చేస్తారనేది మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త పార్టీ పేరుతోనే పోటీ చేస్తున్నట్లు మాత్రం ప్రకటించారు. లెఫ్ట్ పార్టీలు, మావోయిస్ట్ సానుభూతిపరులతో కలిసి తెలంగాణ జాగృతి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నదని కవిత ప్రకటించారు. తెలంగాణ ప్రజల తరపున నిలబడి పోరాటం చేస్తూ ఒక

## వ్యక్తిగా వెళుతున్నా... రాజకీయ శక్తిగా తిరిగి వస్తా

**ప్రశ్నించానని బయటకు గెంటేశారు**
**రాజ్యాంగ స్ఫూర్తి, నైతికత లేని పార్టీ బీఆర్ఎస్**
**ఆ పార్టీ రాజ్యాంగం 8 పేజీలు మాత్రమే..**
**నన్ను కుట్ర చేసి పార్టీ నుంచి బయటకు పంపారు**
**కనీసం నోటీసులు ఇవ్వకుండా, వివరణ అడగకుండా సస్పెండ్ చేశారు**
**నా పోరాటం ఆస్తుల కోసం కాదు..**
**తప్పుడు ప్రచారం చేయొద్దు**
**టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చొద్దన్నా..**
**ఏం పీకామని జాతీయ పార్టీకి పోవాలని ప్రశ్నించా**
**శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత కంటతడి**

03

# పోలవరంనల్లమలను అడ్డుకుంటాం

**గోదావరి జల వివాద ట్రైబ్యునల్ నిబంధనలను ఉల్లంఘించడమే**
**హరీశ్ రావు చూపించిన లేఖను సీడబ్ల్యూసీ ఆమోదించలేదు**
**బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితం**
**సుప్రీంకోర్టులో జరగనున్న వాదనలకు నేనే హాజరవుతా**
**మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పోలవరం నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని తాము అడ్డుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదనలు ముమ్మాటికి గోదావరి జల వివాద ట్రైబ్యునల్ 1980 అవార్డ్‌తో పాటు ..మిగతా 3లో

# కౌరవ సభగా అసెంబ్లీ

**తెలంగాణ హక్కులను కాల రాస్తున్న కాంగ్రెస్**
**మాట్లాడే హక్కులను బీఆర్ఎస్ కోల్పోలేదు**
**అసెంబ్లీ సెక్రెటరీకి గులాబీ నేతల ఫిర్యాదు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ అసెంబ్లీ కౌరవ సభలాగా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ఆరోపించారు. శాసన సభలో కృష్ణా జలాలపై జరిగిన చర్చ సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చి సభను తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్ రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన కింద చర్యలు చేపట్టాలని అసెంబ్లీ సెక్రెటరీ తిరుపతికి ఎమ్మెల్యేలు కోవాలక్ష్మి, విజయుడు, అనిల్ జాదవ్‌లతో ..మిగతా 2లో





# కేఏ పాల్ పార్టీ పెట్టి ఏం చేశారు?

**కవిత ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేయించాలి**
**ఆమె తప్పు చేశారు.. అందుకే జైలుకు వెళ్లారు**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

కల్వకుంట్ల కవిత పార్టీ ఏర్పాటుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఘటుగా స్పందించారు. గతంలో కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని ఎద్దేవా చేశారు. ఎవరైనా పార్టీలు పెట్టుకోవచ్చని చురకలంటించారు. నాంపల్లి బీజేపీ రాష్టట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కవిత చేసిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ ..మిగతా 2లో

# తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నం

**బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే...**
**కాంగ్రెస్ పాలనలో ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారు**
**ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారు : బండి సంజయ్**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ..మిగతా 3లో



# సాహితీ స్కాం.. రూ.3,000 కోట్లు

**లెక్క తేల్చిన సీసీఎస్ పోలీసులు**
**ఎట్టకేలకు ఛార్జ్‌షీట్.. మొత్తం 64 కేసులు**
**లక్ష్మీనారాయణ సహా 13 మందిపై అభియోగాలు**

02






# సుప్రీం కోర్టులో హరీష్ రావుకు ఊరట

**హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేము**
**రాధా కిషన్ రావుకు కూడా ఉపశమనం**

03

# బీరాలు పలికి.. పత్తా లేకుండా పోయారు

**కృష్ణా జలాలపై అభ్యంతరాలుంటే సభలో చెప్పాలి**
**బయటకొచ్చి చెప్పడం ఎంతవరకు సమంజసం**
**స్పీకర్‌ను అగౌరపరిచేలా వ్యవహరిస్తారా?**
**బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలి**
**మంత్రి శ్రీధర్ బాబు**

02



# అమెరికాలో హైదరాబాద్ యువతి హత్య

**మొదటిపేజీ తరువాయి**



డిసెంబర్ 31వ తేదీ రాత్రి నుంచి నిఖిత కనిపించకుండా పోయింది. జనవరి 2న నిఖితతో స్నేహం ఉన్న అర్జున్ దీనిపై హౌవార్డ్ కౌంటీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చివరిసారిగా డిసెంబర్ 31న రాత్రి నిఖితను తాను నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లో చూసినట్టు తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న హౌవార్డ్ పోలీసులు నిఖిత కోసం గాలింపు చేపట్టారు. అయితే, ఆమె ఆచూకీ దొరకలేదు. అదే సమయంలో అర్జున్ కనిపించకుండా పోయాడు. దాంతో అనుమానం వచ్చిన హౌవార్డ్ కౌంటీ పోలీసులు సెర్చ్ వారెంట్ తీసుకుని అర్జున్ ఫ్లాట్‌ను తనిఖీ చేశారు. చూడగా కత్తిపోట్ల కారణంగా చనిపోయిన నిఖిత మృతదేహం కనిపించింది. దాంతో అర్జున్ ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్టుగా భావించిన హౌవార్డ్ కౌంటీ పోలీసులు అతని కోసం గాలించారు. కాగా, ఫిర్యాదు చేసిన జనవరి 2వ తేదీనే అర్జున్ భారత్ వెళ్లి పోయినట్టుగా తెలిసింది. దాంతో అర్జున్‌ను పట్టుకునేందుకు హౌవార్డ్ కౌంటీ పోలీసులు ఇంటర్ పోల్ సహాయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఇంటర్ పోల్ నోటీస్ జారీ చేయగా మన దేశ పోలీసులు గాలింపు చేపట్టారు. తమిళనాడు రాష్ట్రంలో అర్జున్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తానే నిఖితను హత్య చేశానని అర్జున్ అంగీకరించినట్టు సమాచారం. ఈ క్రమంలో త్వరలోనే అతన్ని అమెరికా తరలించనున్నారు.

**చలాకీగా ఉండేది...**

వేద హెల్త్‌లో డేటా అండ్ స్ట్రాటజీ అనలిస్ట్‌గా పని చేసిన నిఖిత ఎప్పుడూ చలాకీగా ఉండేదని ఆమె స్నేహితులు తెలిపారు. నిబద్ధతతో ఉద్యోగం చేసేదని చెప్పారు. ఇటీవల కంపెనీ నుంచి ప్రతిష్టాత్మకమైన ఆన్ ఇన్ అవార్డ్‌ను కూడా పొందిందన్నారు.

**చివరగా చెప్పింది ఇదే : నిఖిత తండ్రి**

ఎంతో భవిష్యత్ ఉన్న తన కూతురు దారుణ హత్యకు గురైనట్టు తెలిసి నిఖిత తండ్రి ఆనంద్ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చివరిసారిగా తనకు డిసెంబర్ 31న ఫోన్ చేసిన నిఖిత హ్యాపీ న్యూ ఇయర్ డాడీ అని చెప్పిందంటూ భోరున విలపించారు. తన కూతురిని చంపింది అర్జునే అని ఆరోపించారు. గతంలో అర్జున్ తన కూతురు రూమ్మేట్‌గా ఉన్నట్టు చెప్పారు. స్నేహితుల నుంచి అప్పులు తీసుకునే అలవాటు ఉన్న అర్జున్ తన కూతురి నుంచి కూడా డబ్బు తీసుకున్నాడని తెలిపారు. నిఖిత స్నేహితుల ద్వారా తెలిసిన ప్రకారం తనకు రావాల్సిన డబ్బు కోసమే తన కూతురు అర్జున్ ఫ్లాట్‌కు వెళ్లిందని చెప్పారు. ఆ సమయంలో జరిగిన గొడవలోనే అర్జున్ తన కూతురిని హత్య చేసి ఉంటాడన్నారు. ఆ తరువాత ఏమీ ఎరగనట్టు పోలీసులకు సమాచారం ఇచ్చి ఇండియా పారిపోయి వచ్చాడన్నారు. తన కూతురికి జరిగినట్టుగా ఇంకెవరికీ జరగవద్దన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. నిఖిత మృతదేహాన్ని భారత్‌కు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం, అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి**

అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న కృష్ణ కిషోర్, అతని భార్య ఆశ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాలకొల్లుకు చెందిన కృష్ణ కిషోర్ అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఫ్యామిలీతో అక్కడే నివాసం ఉంటున్నారు. భార్య ఆశతోపాటు కుమారుడు, కుమార్తెతో కలిసి కారులో వెళ్తున్న సమయంలో.. వాషింగ్టన్ సిటీలో వీరి కారుకు యాక్సిడెంట్ అయ్యింది. కృష్ణ కిషోర్, అతడి భార్య ఆశ చనిపోయారు. తీవ్ర గాయాలతో కుమారుడు, కుమార్తె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారం రోజుల క్రితమే కృష్ణ కిషోర్ అతని ఫ్యామిలీ పాలకొల్లు వచ్చింది. ఇండియా నుంచి తిరిగి అమెరికా వెళ్తూ.. మధ్యలో దుబాయ్‌లో న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి అమెరికా వెళ్లారు. ఇండియా నుంచి తిరిగి అమెరికా వెళ్లిన వారం రోజుల్లోనే ఈ ఘటన జరగటంతో పాలకొల్లులోని వారి కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లల్లో విషాదం నెలకొంది.

# కవిత కొత్త పార్టీ

**మొదటిపేజీ తరువాయి**

శక్తిగా ఎదుగుతామని, లెఫ్ట్ పార్టీలు, మావోయిస్ట్ సానుభూతి పరులు, మనుగడ కొనసాగించలేకపోతున్న మావోయిస్టులు, ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేసే పార్టీ రావాలనుకుంటున్న వారు తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన లక్షలాది మంది ఉద్యమకారులకు బీఆర్ఎస్‌లో ఇసుమంత కూడా గౌరవం దక్కలేదని, వేలాదిగా పోస్టులు ఉన్నా సరే వారికి పదవులు ఇవ్వాలని గుర్తుకు రాకపోవడం విచారకరమని ఆరోపించారు. ఉద్యమంలో వేలాది మంది ఆడబిడ్డలు పని చేస్తే వారికి అవకాశాలే రాలేదని, ఒకరిద్దరూ తన లాంటి వాళ్లకు మాత్రమే అవకాశం వచ్చిందని గుర్తు చేశారు. కానీ, తనను కూడా చిత్రహింసలు, నానా అవమానాలకు గురి చేసి రాజకీయంగా ఎదగకుండా చేశారని ఆరోపించారు. అలా చేసి ఆ పార్టీ ఏం సాధించుకుందో ప్రజలకు చెప్పాలన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో 14 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టి 12 లక్షల కోట్లు ఖర్చు చేశారని, ఒక్క ఇరిగేషన్ కోసమే లక్షా 89 వేల కోట్లకు పైగా ఖర్చు చేశారని చెప్పారు. కానీ, పేద ప్రజలకు మాత్రం ఇళ్లు ఎందుకు ఇవ్వలేకపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులు తమకు గుర్తింపు కార్డులు ఇచ్చి గౌరవించాలని ఆశిస్తే అది కూడా చేయలేదన్నారు. రాష్ట్రంలో తెలంగాణ పేరును తనలో నింపుకొని మన అస్తిత్వం కోసం పోరాడే పార్టీ రావాల్సి ఉన్నదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాని విద్యార్థులు పిడికిలెత్తి పోరాటం చేసేందుకు జాగృతిలో చేరాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు కొత్త ఉపాధి అవకాశాలు కావాలంటే తనతో పాటు పోరాడాలని, ఆదివాసీ, గిరిజన, దళిత, మైనార్టీ బిడ్డల కోసం పోరాటం చేసే పార్టీ కావాలని చెప్పారు. అందరి కన్నా ఆడబిడ్డల హక్కులు, అస్తిత్వం కోసం పోరాటం చేసే తనను దీవించాలని కోరారు. అన్ని బంధాలు, బంధనాలు తెంచుకొని అవమాన భారంతో ఇంటి పార్టీ నుంచి బయటకు వచ్చానని, జనం బాట మొదటి రోజే ఉద్యమకారులు, అమర వీరుల కుటుంబాలు తనను క్షమించాలని రిక్వెస్ట్ చేశానన్నారు. ఉద్యమకారులు, అమర వీరుల కుటుంబాలను కూడా జాగృతిలో చేరాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఏడాది చివరిలో లేకుంటే మరికొంత గడువు తీసుకుని కవిత పార్టీ పేరును ప్రకటించే అవకాశం ఉన్నట్టు సమాచారం. శాసనమండలిలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ప్రకటించిన తర్వాత గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. తన పోరాటం ఆత్మగౌరవ పోరాటమేనని స్పష్టం చేశారు.

**జాగృతి జనం బాట**

కొత్త పార్టీ నేపథ్యంలో కవిత రాజకీయంగా ఇక స్పీడ్ పెంచనున్నారు. ఇప్పటికే జాగృతి జనం బాట పేరుతో ప్రతి నియోజకవర్గంలో రెండు రోజులు పర్యటించి ఆ నియోజకవర్గాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. మేధావులు ఉద్యమకారులతోపాటు నిరుద్యోగ యువతతో భేటీ అవుతున్నారు. మరోవైపు, అన్ని కులాల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. త్వరలోనే ఆయా సమస్యలపై ఉద్యమం బాటపటనున్నట్లు సమాచారం. నిరసనలు, ధర్నా కార్యక్రమాలు సైతం చేపట్టబోతున్నట్లు జాగృతి వర్గాలు తెలిపాయి. నిత్యం ప్రజల్లో ఉండేలా ప్రజా సమస్యలపై పోరాటం చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. ప్రజలతో మమేకమై వారి ఆదరణ పొందిన తర్వాతనే పార్టీని ప్రకటించబోతున్నట్లు సమాచారం. తెలంగాణ జాగృతి ప్రజలకు సుపరిచితం కావడంతోనే ఆ పేరు మీదనే పార్టీని కవిత ప్రకటించబోతున్నారు.

**తండ్రి బాటలోనే..**

నాడు కేసీఆర్ సైతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన అంటూ టీడీపీకి రాజీనామా చేశారు. 2001 ఏప్రిల్ 21న డిప్యూటీ స్పీకర్ పదవికి, టీడీపీ సభ్యత్వానికి గుడ్ బై చెప్పారు. అదే నెల 27వ తేదీన టీఆర్ఎస్ పార్టీ ప్రకటన చేశారు. నాడు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని టీడీపీ ప్రభుత్వంలో అసెంబ్లీ జరుగుతున్న తరుణంలోనే కేసీఆర్ మాట్లాడారు. ఆ తర్వాత రాజీనామా ప్రకటన చేశారు. తాజాగా కవిత సైతం శాసనమండలికి వచ్చి రాజీనామాకు గల కారణాలను వివరించి, తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా ఆమోదించాలని కోరడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు.

**అస్వస్థకు గురైన కవిత**

శాసన మండలిలో భావోద్వేగంతో కూడిన ప్రసంగం తర్వాత తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అస్వస్థతకు గురయ్యారు. బ్లడ్ ప్లెజర్ పెరిగింది. బంజారాహిల్స్‌లోని నివాసంలో డాక్టర్లు పరీక్షించారు. ఉద్వేగానికి గురి కావొద్దని సూచించారు.



**నేడు జాగృతి రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశం**

తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి రాష్ట్ర కార్యవర్గ అత్యవసర సమావేశం మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో పాటు అనుబంధ సంఘాల సభ్యుల సైతం హాజరు కావాలని సమాచారమిచ్చారు. ఈ సమావేశంలో జాగృతి కార్యాచరణ ప్రకటించనున్నట్లు తెలిసింది.

**సిరిసిల్ల జనం బాట వాయిదా**

తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి రాష్ట్ర కార్యవర్గ అత్యవసర సమావేశం నేపథ్యంలో మంగళ, బుధవారాల్లో తలపెట్టిన సిరిసిల్ల జిల్లా జాగృతి జనం బాట పర్యటనను వాయిదా వేశారు. ఇప్పటికే వాయిదా వేసిన పెద్దపల్లి జిల్లాతో పాటు సంక్రాంతి పండుగకు ముందు నిర్వహించాల్సిన జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల జనంబాట కార్యక్రమాలను పండుగ తర్వాత నిర్వహించాలని నిర్ణయించారు.

# బీరాలు పలికి.. పత్తా లేకుండా పోయారు

- **కృష్ణా జలాలపై అభ్యంతరాలుంటే సభలో చెప్పాలి**
- **బయటకొచ్చి చెప్పడం ఎంతవరకు సమంజసం**
- **స్పీకర్‌ను అగౌరవపరిచేలా వ్యవహరిస్తారా?**
- **బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలి**
- **మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**



అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామంటూ బీరాలు పలికిన బీఆర్ఎస్ సభ్యులు, ఇప్పుడు సభ నుంచే పత్తా లేకుండా జారుకున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన శాసనసభలో జీరో అవర్‌లో మాట్లాడారు. గులాబీ పార్టీ సభ్యులు బీఏసీలో అనేక ప్రశ్నలు లేవనెత్తి.. ఇప్పుడు అసలు కనిపించడమే లేదన్నారు. శాసన సభలో ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగే సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు గైర్హాజరు కావడం సరికాదన్నారు. అసలు వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకే ప్రభుత్వం సభలో కృష్ణా జలాలపై ప్రజెంటేషన్ ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే సభలో చెప్పాలి కానీ, బయటకొచ్చి చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను అగౌరవపరిచేలా వ్యవహరించిన బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని సభాపతికి విజ్ఞప్తి చేశారు.

# కేఏ పాల్ పార్టీ పెట్టి ఏం చేశారు?

**మొదటిపేజీ తరువాయి**

చేయించాలని డిమాండ్ చేశారు. ఆమె ఆత్మ గౌరవం ఎలా దెబ్బతిన్నదనేది వాళ్ల కుటుంబ అంశమని పేర్కొన్నారు. ఆమె పార్టీ పెట్టడం వల్ల బీజేపీకి వచ్చే నష్టం ఏమీ లేదన్నారు. తెలంగాణ ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఆమె తప్పు చేశారు కాబట్టే జైలుకు వెళ్లారని నొక్కిచెప్పారు. బీజేపీ కక్ష పూరిత రాజకీయాలు చేయదని, అలాంటి వాటికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. గోబెల్స్ ప్రచారంలో కాంగ్రెస్ తల్లి లాంటిదని రాంచందర్ రావు విమర్శించారు. వీబీ జీ రామ్ జీ పథకానికి వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ రాష్ట్రాల్లో నరేగా పథకంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని గుర్తు చేశారు. యూపీలో రూ.10 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. బిహార్‌లో రూ.5,700 కోట్ల పైగా ఫ్రాడ్ జరిగిందని పేర్కొన్నారు. పారదర్శకత లేని స్కీం లే కాంగ్రెస్‌కు కావాలని రాంచందర్ రావు విమర్శించారు. పథకాలకు మహాత్మా గాంధీ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ పేర్లు తప్ప వేరేవి పెట్టకూడదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు అవినీతి చేసే ఆస్కారం లేదు కాబట్టే వీబీ జీ రామ్ జీని వ్యతిరేకిస్తున్నదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ తీర్మానాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక, అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రంలో హత్యకు గురైన భారతీయ యువతి నిఖిత కుటుంబ సభ్యులను రాంచందర్ రావు తార్నాకలో ఉన్న వారి స్వగృహంలో పరామర్శించారు. నిఖిత భౌతికకాయాన్ని స్వదేశానికి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భారత విదేశాంగ మంత్రి జై శంకర్‌తో చర్చించారని తెలిపారు.





# సాహితీ స్కాం.. రూ.3,000 కోట్లు

- **లెక్క తేల్చిన సీసీఎస్ పోలీసులు**
- **ఎట్టకేలకు ఛార్జ్‌షీట్.. మొత్తం 64 కేసులు**
- **లక్ష్మినారాయణ సహా 13 మందిపై అభియోగాలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఎట్టకేలకు సాహితీ ఇన్‌ఫ్రా పాపం పండింది. తక్కువ ధరకే ఫ్లాట్లు ఇస్తామంటూ అమాయక ప్రజలను బురిడీ కొట్టించిన సాహితీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ కేసులో సిసిఎస్ పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ స్కామ్ విలువ ఏకంగా రూ. 3,000 కోట్లు ఉంటుందని పోలీసులు నిర్ధారించారు. ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చిన నాలుగేళ్ల తర్వాత పోలీసులు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయడం గమనార్హం. సాహితీ ఇన్‌ఫ్రా అధినేత లక్ష్మీనారాయణ ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో భారీగా నిధులు వసూలు చేశారు. తక్కువ ధరకే ఫ్లాట్లు , ఫ్లాట్లు ఇస్తామంటూ నమ్మబలికి వేల మంది బాధితుల నుండి డబ్బులు వసూలు చేశారు. అయితే, వసూలు చేసిన ఈ మొత్తాన్ని ప్రాజెక్టుల కోసం వాడకుండా, తన సొంత ప్రయోజనాల కోసం మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ స్కామ్‌లో భాగంగా మొత్తం 64 కేసులు నమోదు కాగా, పోలీసులు అన్నింటిపై లోతుగా విచారణ జరుపుతున్నారు. ముఖ్యంగా అమీన్‌పూర్‌లోని 'శర్వాణి ఎలైట్' ప్రాజెక్టుకు సంబంధించి 17 కేసులు నమోదయ్యాయి. ఈ 17 కేసులకు సంబంధించి పోలీసులు తాజాగా ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.

ఒక్క శర్వాణి ఎలైట్ పేరుతోనే బాధితుల నుండి రూ. 500 కోట్ల పైచిలుకు వసూలు చేసినట్లు సిసిఎస్ పోలీసులు తమ దర్యాప్తులో తేల్చారు. ఈ భారీ స్కామ్‌లో కేవలం లక్ష్మీనారాయణ మాత్రమే కాకుండా, అతనికి సహకరించిన మొత్తం 13 మందిని పోలీసులు నిందితులుగా చేర్చారు. వీరిపై వివిధ సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేస్తూ ఛార్జ్ షీట్ రూపొందించారు. వేల మంది బాధితులు తమ కష్టార్జితం తిరిగి వస్తుందని నాలుగేళ్లుగా ఎదురు చూస్తున్న తరుణంలో, పోలీసుల ఈ చర్య బాధితుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. రియల్ ఎస్టేట్ రంగంలో ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు. సాహితీ కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా పక్కా ఆధారాలతో కోర్టు ముందు హాజరుపరిచినట్లు అధికారులు తెలిపారు.




# కౌరవ సభగా అసెంబ్లీ

**మొదటిపేజీ తరువాయి**

కలిసి సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదులపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని మండిపడ్డారు. ప్రజలను మోసం చేస్తూ సర్కార్ కొనసాగుతున్నదన్నారు. కాంగ్రెస్ నేతలు అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, వారి మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. పాలమూరు, రంగారెడ్డిపై చర్చ సందర్భంగా దేవుడిపై ఒట్లు వేస్తున్నారని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను తామే ఆపామని అంటున్నారని, ఎవరు ఆపారో హరీశ్ రావు స్పష్టంగా చెప్పారన్నారు. కాంగ్రెస్ నేతలు అపెక్స్ కౌన్సిల్‌లో ఉన్న అంశాలను తప్పుదోవ పట్టించారన్నారు. కృష్ణా నదీ జలాలపై శాశ్వత ఒప్పందం అన్నట్లుగా ప్రజలను, సభను నమ్మించే విధంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడారని, అందుకే ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామన్నారు. అసెంబ్లీలో మాట్లాడే హక్కులను బీఆర్ఎస్ కోల్పోలేదని, తమకు మైక్ ఇవ్వడానికి కాంగ్రెస్ భయపడుతున్నదన్నారు. తమకు అసెంబ్లీలో పీపీటీ ఇవ్వాలని అడగడం తప్పు ఎట్లా అవుతుందనీ, కాంగ్రెస్ నేతలు అసెంబ్లీలో తప్పులు మాట్లాడారని ఏపీ ప్రభుత్వం అంటుందనీ, జీరో అవర్‌ను నాలుగు గంటలు నడిపారన్నారు. బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం ప్రభుత్వం అజెండా అన్నారు. తెలంగాణ హక్కులను కాంగ్రెస్ కాలరాస్తున్నద్నరు. కవిత మండలిలో మాట్లాడిన అంశంపై మహిళా నాయకులు క్లారిటీ ఇచ్చారన్నారు.



# పోలవరంనల్లమలను అడ్డుకుంటాం

**మొదటిపేజీ తరువాయి**


అంతరాష్ట్ర జల నిబంధనలు ఉల్లంఘించడమేనన్నారు. అసెంబ్లీలోని లాబీలో సోమవారం మంత్రి ఉత్తమ్ మీడియా చిట్ చాట్ లో మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్ రావు చూపిస్తున్న లేఖ సీడబ్ల్యూసీ అంతర్గతంగా సమాచారం కోసం పంపిన లేఖ మాత్రమేనని, అది సీడబ్ల్యూసీ ఆమోదించినట్లు కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర జల హక్కులపై ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్ పార్టీ పూనుకున్నదని ఆ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కొట్టి పారేశారు. పోలవరంనల్లమల ప్రాజెక్ట్ ను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీఆర్ఎంబీ, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీలతో పాటు కేంద్ర జల కమిషన్, పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ, జలశక్తి మంత్రిత్వ శాఖలకు లేఖలు రాసిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభిప్రాయంతో పైన పేర్కొన్న సంస్థలన్నీ ఏకీభవించాయన్నారు. డిసెంబర్ 4న కేంద్ర జల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖనే ఇందుకు నిదర్శనమన్నారు. సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్నామన్నారు. ఇదే ప్రాజెక్ట్ ను ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా ఆక్షేపిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ను వ్యతిరేకిస్తూ సుప్రీం కోర్టులో పోరాటం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను కాపాడడంతో పాటు గట్టి వాదనలు వినిపించేందుకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్విని నియమించిందని పేర్కొన్నారు. నేడు జరగాల్సిన వాదనలు వచ్చే సోమవారానికి వాయిదా పడ్డాయని రిట్ పిటిషన్ను సూట్ పిటిషన్గా మార్చి దాఖలు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

**నేనే స్వయంగా హాజరవుతా...**

వచ్చే సోమవారం జరగనున్న వాదనలకు స్వయంగా తాను హాజరవుతానని, మళ్లీ స్టే ఆర్డర్ కోరతామని తెలిపారు. ఇదే విషయమై రానున్న రెండు రోజుల్లో న్యాయవాదులతో ప్రత్యేకంగా మరో సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు అనుసరించాల్సిన వ్యూహాన్ని రూపొందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను నిలువరించడంలో విజయం సాధించమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే రాయలసీమ ఎత్తిపోతల పథకానికి బ్రేక్ పడిన విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించుకోవాలన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం జల వనరుల నిర్వహణలో విఫలమైందని మంత్రి ఉత్తమ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పాలనలో మాటలకు చేతలకు ఎక్కడ పొంతన లేదని విమర్శించారు. జూరాల నుంచి పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలానికి, తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కింద తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్ ను రీడిజైన్ చేయడం వంటి నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్ తరాల మీద మోయలేని భారాన్ని బీఆర్ఎస్ పాలకులు మోపారని మండిపడ్డారు.

# మేడారం పిలుస్తోంది

**మొదటిపేజీ తరువాయి**



భూమిని అధికారికంగా సేకరించామని తెలిపారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు మరో 63 ఎకరాల భూ సేకరణకు నిర్ణయించామని వెల్లడించారు. ఈ నెల 28 నుంచి 31 వరకు జరిగే మేడారం జాతర కోసం కుంభమేళాను తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన జాతర, ఏర్పాట్లు, ఆధునీకరణ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా తాను, ములుగు నియోజకవర్గ ప్రతినిధి, మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలతో కలిసి పలుమార్లు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తగు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ఈ నెల 19వ తేదీన మేడారం ఆధునీకరణ పనులు ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా శాసనసభ, శాసన మండలి సభ్యులను, మంత్రులు, స్పీకర్లను ఆహ్వానించామని వెల్లడించారు. గిరిజన సాంప్రదాయపద్ధంగా మేడారంలో పనులు చేస్తున్నామని పొంగులేటి తెలిపారు.

# సుప్రీం కోర్టులో హరీష్ రావుకు ఊరట

- **హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేము**
- **రాధా కిషన్ రావుకు కూడా ఉపశమనం**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. హరీశ్ రావుకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (SLP) జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం కొట్టేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీష్ రావుతో పాటు మాజీ డీసీపీ రాధా కిషన్ రావుకు కూడా ఉపశమనం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్ర వాదనలను వినిపించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుపై గతంలో కేసు నమోదయింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సవాల్ చేస్తూ.. హైకోర్టును ఆశ్రయించారు హరీష్ రావు. విచారణ జరిపిన హైకోర్టు హరీష్ రావుపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేసింది. దాంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టును చక్రధర్ గౌడ్ ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చక్రధర్ గౌడ్ పిటిషన్లోనే హరీష్ రావు విచారణకు అనుమతించాలని కోరింది. ఈరోజు (జనవరి 5న ) రెండు పిటిషన్లను ఇవాళ విచారించిన సుప్రీంకోర్టు.. హైకోర్టు ఆదేశాల్లో తాము జోక్యం చేసుకోవాలని స్పష్టం చేసింది.





# తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నం

**మొదటిపేజీ తరువాయి**

పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే... కాంగ్రెస్ పాలనలో వాటిని తెరవకపోగా ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారని చెప్పారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారని, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము మద్దతిచ్చినా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యా సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈరోజు హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్ లో ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సభలకు రాష్ట్ర విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హెచ్ సీయూ ప్రొఫెసర్ రావుల క్రిష్ణ, కార్యదర్శి రాంబాబు, కర్నె రామచందర్, గీతాసింగ్, భీమనపల్లి శ్రీకాంత్ హాజరైన ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పానగల్ కు చెందిన సామాజిక కార్యకర్త, హెచ్ఐవీ బాధితులకు, వారి పిల్లలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న భీమనపల్లి శ్రీకాంత్ కు 'జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్ ను' కేంద్ర మంత్రి అందజేశారు. అనంతరం మహాసభలను ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 'జనమంచి గౌరీశంకర్ జీ' యువ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. జనమంచి గౌరీశంకర్ జీ వ్యక్తి. విద్యార్థులకు ఐకాన్. ఇంటిపేరును సార్థకం చేసుకున్న జనం మనిషి గౌరీజీ. ఏబీవీపీయే ఆయన జీవితం. బాల్యం నుండి చనిపోయేదాకా ఏబీవీపీకే సిద్ధాంతాలకే అంకితమైన నాయకుడు. ఎమర్జెన్సీ టైంలో జైలుకు పోయిన గౌరీజీ ఉమ్మడి ఏపీలో విద్యార్థి పరిషత్ ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసిన వ్యక్తి గౌరీజీ. విద్యార్థి నాయకులకు శిక్షణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు.

1983లో నక్సల్స్‌కు వ్యతిరేకంగా తొలి ఉద్యమం ప్రారంభించిన ఏబీవీపీ నాయకుడు గౌరీశంకర్ జీ. ఉగ్రవాదంపై కూడా విద్యార్థులను చైతన్యం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం పోరాడారు. ఎంతో మంది విద్యార్థి నాయకులను నక్సల్స్ చంపినా.. వారి శవాలను తన భుజాలపై మోసిన గౌరీజీ... ఒక్కరు చనిపోతే.. వందల మంది ఏబీవీపీ నాయకులను తయారు చేసిన లీడర్ గౌరీజీ.

పోస్టర్లు వేసి డేట్ వేసి ఫలానా టైంలో చంపుతామంటూ నక్సల్స్ హెచ్చరించినా సామా జగన్మోహన్ వంటి ఏబీవీపీ నాయకులెవరూ పారిపోలేదు. చంపడానికైనా, చావడానికైనా సిద్ధమని ఎదురొడ్డి నిలిచి ప్రాణత్యాగం చేసిన నాయకులు ఏబీవీపీలో ఉన్నారు. దేశాన్ని సరిహద్దులో జవాన్లు రక్షిస్తే... దేశంలో విద్యార్థి పరిషత్ నాయకులు దేశరక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్నారు. నక్సలైట్లు నల్ల జెండా ఎగరేస్తే వారిని ఎదిరిస్తూ జాతీయ జెండా ఎగరేసిన నాయకుడు సామ జగన్మోహన్ రెడ్డి. నక్సలైట్లు బుల్లెట్ల వర్షం కురిపించినా భారతమాతాకీ జై అంటూ... చివరి శ్వాస వదిలిన నాయకుడు సామ జగన్మోహన్ రెడ్డి.

ఒకనాడు గ్రామాల్లోకి, మారుమూల ప్రాంతాల్లోకి వెళ్లిన ఏబీవీపీ కార్యకర్త తిరిగి వస్తారో లేదో, నక్సల్స్ తూటాలకు బలైతారేమోనని క్షణక్షణం ఆందోళన పడ్డ క్షణాలు ఇప్పుడు లేవు. బూజుపట్టిన సిద్ధాంతం పేరుతో పేదలను, గిరిజనులను, ఏబీవీపీ కార్యకర్తలను చంపుతున్న నక్సల్స్ ను ఏరివేస్తున్న మహానాయకుడు మోదీ. ఆయన నాయకత్వంలో అమిత్ షా ఆధ్వర్యంలో 2026 మార్చి నాటికి 'నక్సల్స్ ముక్త్ భారత్' తథ్యం. భయపడే పరిస్థితే లేదు. నక్సల్స్ కు వ్యతిరేకంగా విద్యార్థి పరిషత్ చేతులకు బుల్లెట్లు ఇచ్చి ఉంటే ఎప్పుడో వారిని అంతం చేసే వారు. కానీ గౌరీజీ ఏనాడూ విద్యార్థులకు బుల్లెట్ పాఠాలు బోధించలేదు. బ్యాలెట్ ను నమ్ముకుని పనిచేయాలని నిరంతరం నూరిపోశారు. అందుకే బ్యాలెట్ నమ్ముకున్నోడు ఉన్నతంగా ఎదిగారు. బుల్లెట్ ను నమ్ముకున్నోళ్లు అంతరించిపోయారు.

కాశ్మీర్ లో ఆర్టికల్ 370 ను రద్దు చేయాలని కోరితే... తల్లిదండ్రుల ఎదుటే పిల్లలను కట్టేసి చంపేసిన ఉగ్రవాదుల దుర్మార్గాలను మర్చిపోలేం. దేశం కోసమే పనిచేస్తున్నామని చెప్పే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు... ఎన్ఎస్ యూఐ, ఎస్ఎఫ్ఐ వంటి విద్యార్థి సంఘాలు ఎందుకు ఆర్టికల్ 370 రద్దు కోసం ఎందుకు పోరాటాలు చేయలేదు? దేశం కోసం ఎందుకు ఉద్యమించలేదో సమాధానం చెప్పాలి. ఏబీవీపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, జనసంఘ్ నాయకులు మాత్రమే 370 ఆర్టికల్ కోసం పోరాడారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వంటి వారు బలిదానం చేశారు. వారి త్యాగాలు వృధా పోకూడదనే మోదీ ప్రభుత్వం 370 ఆర్టికల్ ను రద్దు చేశారు. పార్లమెంట్ లో ఆర్టికల్ 370 రద్దు సమయంలో తానూ ఉండటంతో తన జన్మ ధన్యమైంది. 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ను అనేక చిత్రహింసలు పెట్టారు. ఆమె శరీరంలో పోలీసులు కొట్టని పార్ట్ లేదు. కరెంట్ షాక్ ఇవ్వని పార్ట్ లేదు. 80 శాతం హిందువులున్న భారత్ లో వాళ్లకు నిత్యం కొలిచే రాముడి మందిరాన్ని అయోధ్యలో నిర్మించలేకపోతున్నారని ప్రపంచమంతా హేళన చేశారు. అట్లాగే అయోధ్య రామమందిరంలో కరసేవకుల త్యాగాలు, బలిదానాలు వృధా కావొద్దని రామ మందిరాన్ని నిర్మించిన ఘనత మోదీ ప్రభుత్వానిదే.

ఈ దేశంలో ఎలాంటి సమాజం నిర్మాణం కావాలో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నా. ఒకనాడు ఏబీవీపీ కార్యకర్తలు గోడలపై వాల్ పోస్టర్ రాయాలంటే... కాల్చేసిన బీడీని ఇంకులో ముంచి, పాత బట్టతో జాజులో ముంచి రాసేవాళ్లం. మా అక్క పెళ్లి టైం ఒకవైపు మాకు ఎగ్జామ్స్ ఇంకోవైపు... ఆ టైంలో కూడా కాలేజీ గోడలపై వాల్ రైటింగ్ రాసిన జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. ఇప్పుడు టెక్నాలజీ పెరిగింది. నక్సలైట్ల, టెర్రరిస్టుల సమస్య లేదు. కానీ తెలంగాణ రాష్ట్రం విద్యా రంగ సమస్యలతో అల్లాడుతోంది. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో క్లాస్ రూముల్లో చీకటి రాజ్యమేలుతోంది. స్కూళ్లో టీచర్ లేదు. టాయిలెట్లు లేవు. బెంచ్ లు లేవు. అయినా ఈ ప్రభుత్వానికి సిగ్గు కూడా లేదు. ఒక ప్రభుత్వం విఫలమైతే ఒక ఎన్నిక పోతుంది. విద్య విఫలమైతే - ఒక తరం పోతుంది! కాంగ్రెస్ రెండేళ్ల పాలనతో రెండు తరాలు నష్టపోయేంతగా విద్యా వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది.

కానీ దురదృష్టకం ఏందంటే... కాంగ్రెస్ ను గెలిపించిన పాపానికి వేలాది టీచర్ పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. స్కావెంజర్స్ లేక ఊడ్చేవాడు లేక స్కూళ్లు అల్లాడుతున్నాయి. టీచర్లు, సౌకర్యాల్లేక పోవడంతో ఒక్క ఏడాదిలోనే (2024 25 విద్యా సంవత్సరంలో) రాష్ట్రంలో 2 వేల 81 ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. బీఆర్ఎస్ పాలనలో మూసివేసిన 6 వేల పాఠశాలలను తెరిపిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ... అధికారంలోకి వచ్చాక ఆ పని చేయకపోగా.. దాదాపు 1500 స్కూల్స్ ను మూసివేశారు.

ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నారు. పోస్ట్ కార్డు కూడా ఇయ్యలే. ప్రతి విద్యార్థికి ఇంటర్నెట్, వైఫై సౌకర్యం కల్పిస్తామన్నారు. కరెంట్, నీళ్లు, సరైన తిండికి దిక్కులేక హాస్టల్ విద్యార్థులు అల్లాడుతూ ఫుడ్ పాయిజన్ తో వందలాది మంది చనిపోతున్నా గాలికొదిలేసినోళ్లు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని చెప్పడం సిగ్గు చేటు.. 18 ఏళ్లు దాటిన యువతులకు స్కూటీ ఇస్తామన్నారు. ఊసే లేదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు టెన్త్ పాసైతే రూ.15 వేలు, ఇంటర్ చేస్తే రూ.25 వేలు, డిగ్రీ చేస్తే రూ.50 వేలు, పీజీ చేస్తే రూ.లక్ష ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి మోసం చేశారు.



గత నాలుగేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫలితంగా గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయి. ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు పలుమార్లు నావద్దకు వచ్చినా వారికి మద్దతుగా పోరాటం చేస్తానని చెప్పిన. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం మేం యుద్ధం చేస్తుంటే.. కాలేజీ యాజమాన్యాలు వెనకడుగు వేసి రాజీపడి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయి. ఏబీవీపీ మద్దతిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ పై దిగొస్తుందని కాలేజీ యాజమాన్యాలే చెబుతున్నాయంటే... ఏబీవీపీ అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. దురదృష్టవశాత్తు ఏబీవీపీ చేసే ఉద్యమాలను ప్రజల్లోకి వెళ్లడం లేదు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏడాది వ్యవధిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ భర్తీ చేస్తామని చేయలేదు. ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు చేయడం లేదు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదు. ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, సాంపుల్ ఇంప్లిమెంటేషన్‌కే పరిమితమయ్యింది. ప్రైవేటు సెక్టారులోని ఉద్యోగాల్లో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మాట తప్పింది.

విద్యా రంగంలో ఇన్ని సమస్యలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని మొత్తం భ్రష్టు పట్టిస్తోంది. గౌరీ శంకర్ జీ స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటాలకు నడుం బిగించాల్సిందిగా ఈ రాష్ట్ర మహాసభల వేదికగా ఏబీవీపీ నాయకులను కోరుతున్నా. ఏ ఆశయం కోసం ఎంతో మంది విద్యార్థి నాయకులు బలయ్యారో.. వాటిని కొనసాగించడం ద్వారా వాళ్లకు అందించే నిజమైన నివాళి అర్పించినట్లు.' అని బండి సంజయ్ అన్నారు.

# వ్యక్తిగా వెళుతున్నా... రాజకీయ శక్తిగా తిరిగి వస్తా


- **ప్రశ్నించానని బయటకు గెంటేశారు**
- **రాజ్యాంగ స్ఫూర్తి, నైతికత లేని పార్టీ బీఆర్ఎస్**
- **ఆ పార్టీ రాజ్యాంగం 8 పేజీలు మాత్రమే..**
- **నన్ను కుట్ర చేసి పార్టీ నుంచి బయటకు పంపారు**
- **కనీసం నోటీసులు ఇవ్వకుండా, వివరణ అడగకుండా సస్పెండ్ చేశారు**
- **నా పోరాటం ఆస్తుల కోసం కాదు.. తప్పుడు ప్రచారం చేయొద్దు**
- **టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చొద్దన్నా..**
- **ఏం పీకామని జాతీయ పార్టీకి పోవాలని ప్రశ్నించా**
- **శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత కంటతడి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

రాజ్యాంగ స్ఫూర్తి, నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అని, ఆ పార్టీ రాజ్యాంగం 8 పేజీలు మాత్రమే అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శాసనమండలిలో సోమవారం ఆమె ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గత సంవత్సరం సెప్టెంబర్ 3న చైర్మన్ ఫార్మాట్ లో రాజీనామా లేఖ ఇచ్చినప్పటికీ మీరు (చైర్మన్) ఆలోచించుకోవాలని కోరారని చెప్పారు. ''నేను పూర్తి ఆలోచనతోనే నా రాజీనామా నిర్ణయం తీసుకున్నాను. నా రాజీనామాకు కారణాలను సభలో చెప్పేందుకు సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు'' అని తెలిపారు. రాష్ట్రంలో 4 కోట్ల మంది జనాభా ఉంటే 40 మందికి మాత్రమే పెద్దల సభలో ఉండే అవకాశం ఉంటుందని, ఆ గౌరవం ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీకి అదే విధంగా తనకు ఓటు వేసిన నిజామాబాద్ ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ధన్యవాదాలు తెలిపారు. ఏ బీఆర్ఎస్ ద్వారా పదవి వచ్చిందో ఆ పార్టీలోనే తనకు అనేక అవమానాలు ఎదురయ్యానని వివరించారు. 20 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నానని, కేసీఆర్, జయశంకర్ స్ఫూర్తితో అందరిలాగే తాను కూడా ఉద్యమంలోకి 2006లో వచ్చానని తెలిపారు. అప్పటికే టీఆర్ఎస్ పొలిటికల్ పార్టీగా ఎదిగిందని, కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నారని గుర్తు చేశారు. అయినా సరే తాను సొంతంగా జాగృతి అనే సంస్థ ద్వారా పోరాటం ప్రారంభించానని చెప్పారు. మహిళలను, యువ మిత్రులను ఉద్యమంలోకి తీసుకొచ్చి అనేక కార్యక్రమాలు చేశానని, మన పండుగ గౌరవం కాపాడాలని బతుకమ్మను ఘనంగా నిర్వహించే కార్యక్రమాలు చేశానని వివరించారు.

**ఎన్నో అవమానాలు**

2014 ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనంపై చర్చ జరిగినప్పటికీ కాలేదన్న కవిత, బీఆర్ఎస్ ఇండిపెండెంట్‌గానే పోటీ చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. నిజానికి తాను ఓ ఇంటర్నేషనల్ ఎన్జీఓ నడపాలని అనుకున్నానే తప్ప రాజకీయాల్లోకి రావాలని అనుకోలేదని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లే పిలిచి నిజామాబాద్ పార్లమెంట్ టికెట్ ఇచ్చారని చెప్పారు. ఏ మహిళ అయినా సరే పిల్లలను వదిలి రాజకీయాల్లోకి రావాలంటే ఆలోచిస్తుందని, 4 నెలల పాటు తన జీవిత భాగస్వామితో చర్చించి ఆ తర్వాతే నిర్ణయం తీసుకున్నానని అన్నారు. తాను ఎప్పుడు కూడా టికెట్ అడుక్కొని గెలవలేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన మొదటి బతుకమ్మ 2014 నుంచే తన మీద ఆంక్షలు మొదలయ్యాయని వివరించారు. మొదటి రోజు నుంచే తనను కట్టడి చేస్తూ భావ ప్రకటనను హరించారని ఆరోపించారు. తన వద్దకు ఎప్పుడు కూడా పెద్దవాళ్లు, కాంట్రాక్టర్లు పనుల కోసం రాలేదని, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, సింగరేణి కార్మికులు, టీచర్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వచ్చేవారని తెలిపారు. వారందరికీ కూడా తన వంతుగా ఎంత వీలైతే అంత పని చేశానన్నారు. పార్టీ ఛానల్ గానీ, పేపర్ గానీ ఎప్పుడు సపోర్ట్ చేయలేదని చెప్పారు. అయినా ధైర్యంతో ముందుకు వెళ్లానని అన్నారు. ప్రశ్నించడం నేర్పిన బీఆర్ఎస్ పార్టీయే తాను ప్రశ్నిస్తే కక్ష గట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుట్ర చేసి మరీ పార్టీ నుంచి బయటకు పంపారని అన్నారు. రాష్ట్ర స్థాయి నిర్ణయాల్లో ఎప్పుడు కూడా తన పాత్ర లేదని, ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయించినప్పుడు ప్రశ్నించానని గుర్తు చేశారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి బేడీలు వేయడం బాధగా అనిపించి, పార్టీలో ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది వాస్తవమేనని చెప్పారు. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల పట్ల కూడా తీవ్ర నిర్లక్ష్యం వహించారని, వారికి న్యాయం చేయాలని అవసరమైతే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 10 లక్షలు సాయం చేయాలని కోరానని తెలిపారు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయన్నారు. నేరెళ్ల సంఘటనపై అప్పుడు చర్యలు తీసుకోలేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవడం లేదన్నారు.



**బీఆర్ఎస్‌గా మార్చొద్దని చెప్పా..**

టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చాలన్న నిర్ణయాన్ని తాను ఒప్పుకోలేదని కవిత చెప్పారు. తెలంగాణలో ఏం పీకామని దేశ రాజకీయాలు అని ప్రశ్నించినట్టు తెలిపారు. ఇరిగేషన్‌కు 10 ఏళ్లలో లక్షా 89 వేల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. అదే డబ్బులతో 25 లక్షల మంది పేదలకు ఇళ్లు ఇవ్వవచ్చని చెప్పారు. తెలంగాణ వచ్చాక ఆంధ్రాకు చెందిన కంపెనీ వాళ్లు ఫోర్బ్స్ కోటీశ్వరుల జాబితాలో స్థానం దక్కించుకున్నారని వివరించారు. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని మనం చూడాలనుకున్నామని, కానీ అది జరగలేదన్నారు. ఇక, తెలంగాణను పదే పదే బీజేపీ మోసం చేస్తున్నదని, ఒక్క ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వలేదని ఆరోపించారు. విభజన హామీలు అమలు చేయలేదన్నారు. పైగా ఐటీఐఆర్ రాకుండా చేసి ఇక్కడి యువతకు అన్యాయం చేసిందన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే వారిని ఇతర రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరిందని, అలాంటి బీజేపీపై తాను ఎడతెగని పోరాటం చేశానని గుర్తు చేశారు. కేసీఆర్‌పై కక్షతోనే తనను జైలులో పెట్టారని, ఆ సమయంలో పార్టీ అండగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ, సీబీఐలతో మూడేళ్లు ఒక్కదాన్నే ఫైట్ చేశానని తెలిపారు. ఓ పోరాటంలో సహచరులు గాయపడి పడిపోతే భుజాన ఎత్తుకొని వెళ్తారు, కానీ తనను వదిలేశారని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు.

# పట్టువదలని విక్రమార్కుడు ఎమ్మెల్యే జీఎంఆర్



- ఫలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషి
- మరికొద్ది రోజుల్లో పటాన్చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు
- కార్యాలయం ఏర్పాటుకు హైకోర్టులో లైన్ క్లియర్
- ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం సంగారెడ్డిలోనే కొనసాగింపు




**పటాన్ చెరు, జనవరి 05(ప్రజా స్వరం)**

రియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అందుబాటులో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) దీర్ఘకాలిక ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. పటాన్చెరు పట్టణ కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయడానికి సంబంధించి ఎదురైన న్యాయపరమైన చిక్కులు తొలగిపోయాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ ఇన్స్పెక్టర్ జనరల్‌కు అధికారిక ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా, 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్చెరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 2023లో దీనికి సంబంధించి జీఓ నెంబర్-30ను ప్రభుత్వం జారీ చేసింది. ఈ జీఓలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కూడా పటాన్చెరులో ఏర్పాటు చేయాలని పేర్కొనడంతో, దీనిపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. పలువురు వ్యక్తులు హైకోర్టును ఆశ్రయించడంతో జీఓ నెంబర్-30 అమలుపై స్టే విధించబడింది. దీంతో పటాన్చెరులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ఈ స్టేను ఎత్తివేయాలంటూ గత రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో సాగిన నిరంతర ప్రయత్నాలు ఫలితాన్నిచ్చాయి. ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా కేంద్రం సంగారెడ్డిలోనే కొనసాగించడంతో పాటు, పటాన్చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించేందుకు తమకు ఎటువంటి అభ్యంతరాలు లేవని హైకోర్టుకు తెలియజేయడంతో న్యాయపరమైన అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. దీంతో అమీన్పూర్, రామచంద్రాపురం, పటాన్చెరు రెవెన్యూ మండలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సేవలు ఇకపై పటాన్చెరులోనే అందుబాటులోకి రానున్నాయి. అతి త్వరలో కార్యాలయం ప్రారంభం న్యాయపరమైన సమస్యలు పరిష్కారమవడంతో అతి త్వరలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. తాత్కాలికంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని పాత ఎమ్మార్వో కార్యాలయం కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభమవుతాయని చెప్పారు. శాశ్వత భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని గతంలోనే ప్రభుత్వానికి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ పరిణామంతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలకు పెద్ద ఊరట లభించనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డంపింగ్ యార్డులను తొలగించాలి



- మేడ్చల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

**మేడ్చల్, (ప్రజాస్వరం):**

మేడ్చల్ జిల్లా అత్వెల్లి ప్రాంతములో ఉన్న డంపింగ్ యార్డ్ లను తొలగించాలని స్థానికులు మేడ్చల్ సర్కిల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో తూర్పు పడమర ఇరువైపుల డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసి మేడ్చల్ పలు ప్రాంతాల్లో నుండి చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు అది పెద్ద మొత్తంలో డంపింగ్ యార్డుగా ఏర్పడిందని, డంపింగ్ యార్డులో చెత్తను తగల పెట్టడము వల్ల చుట్టూ ప్రక్కల ఉన్న ప్రాంతాలలో విష కాలుష్యంతో కూడిన పొగ వ్యాపించి ప్రజలకు శ్వాస తీసుకోవడం కష్టంగా మారిందని తెలిపారు , శ్వాస సంబంధిత వ్యాధులుతో తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయని ఈ సమస్యకు పరిష్కారం కోసం డంపింగ్ యార్డులను వెంటనే తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు మండల ఈశ్వరయ్య,జాకట ప్రేమ్ దాస్, గడ్డం రాజు కుమార్, మండల రవికుమార్,గడ్డం ప్రదీప్ కుమార్, వడ్ల వెంకటేష్ చారి, గడ్డం రాజు,ఎర్రోళ్ల దయనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో తీర్మానం చేయాలి



**జవహర్ నగర్, జనవరి 5, ప్రజాస్వరం :**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేయించి, కేంద్రానికి పంపాలని బహుజన లెఫ్ట్ కార్మిక సంఘాల జేఏసీలోని ఐ.ఎఫ్.టి.యు జాతీయ కన్వీనర్ షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు వై.మల్లేష్ సోమవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ప్రజా వాణిలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ విజయేంద్ర రెడ్డి వినతపత్రాన్ని అందజేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలైన నాలుగు లేబర్ కోడ్ ల బిల్లు 2020, విత్తన బిల్లు 2025, విద్యుత్ (సవరణ) బిల్లు, 2025, విబిజి ఆర్ఎంఎం జి చట్టం 2025 లకు వ్యతిరేకంగా 2026 ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మెకు జాతీయ కార్మిక, రైతు సంఘాల జేఏసీ పిలుపునిచ్చాయని, తెలంగాణ బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ కూడ సమ్మెకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిందని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక ప్రజావ్యతిరేక కార్పోరేట్, ఆధిపత్య ఆర్థిక విధానాల వలన నేడు అన్నిరంగాలు తీవ్ర సంక్షోభాలకు గురౌతున్నాయని అన్నారు. అందులో బాగంగా వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నిరకాల ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడేలా ప్రభుత్వ ద్రుష్టికి తీసుకెళ్ళాలని అడిషనల్ కలేక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. 2016 లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు విధి నిర్వహణలో మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు 50 లక్షల ఎక్స్ గ్రేసియా, సహజ మరణం చెందితే 25 లక్షల రూపాయలు ఎక్స్ క్రేసియా ఇవ్వాలని, రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు అరికట్టేందుకు తగిన చర్యలు చర్యలు చేపట్టాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖల్లోనీ ఔట్ సోర్సింగ్ కార్మిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోర్డులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, అంసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు.

## రైతులకు యూరియా కార్డుల పంపిణీ



**దౌల్తాబాద్, జనవరి 5( ప్రజాస్వరం) :**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ ఇన్‌పుట్లు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన యూరియా కార్డు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని దౌల్తాబాద్ వ్యవసాయాధికారి సాయి కిరణ్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల వ్యాప్తంగా తిర్మలాపూర్, ముబారస్పూర్, గోవిందాపూర్, కోనాయపల్లి, గువ్వలేగి గ్రామాల్లో రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సాయి కిరణ్ మాట్లాడుతూ యూరియా కార్డుల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా, పారదర్శకంగా అందే అవకాశం ఉంటుందని తెలిపారు. యూరియా కార్డు వినియోగ విధానం, ఎరువుల సమతుల్య వినియోగంపై అవగాహన కల్పించారు. రైతులు తమ పొలాల వివరాలను నమోదు చేసుకొని ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఎరువులు పొందేలా ఈ విధానం ఉపయోగపడుతుందని వివరించారు. రైతులు తమ కార్డులను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బండారు లాలు,విజయ, దాసు,శ్రీనివాస్ యాదవ్, అల్లి శేఖర్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్ రెడ్డి,రజనీ కాంత్ గౌడ్, ప్రవళికలు తదితరులున్నారు.



## మెదక్‌కు తరలివెళ్లిన సర్పంచులు

**చిన్నశంకరంపేట, జనవరి 5 (ప్రజాస్వరం ) :**

చిన్న శంకరం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం కోసం మండలంలోని సర్పంచులు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడి ప్రమాణస్వీకారం కోసం మెదక్ వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద ఘన స్వాగతం పలికారు, అనంతరం మండల కేంద్రంలో నుండి భారీ బైక్ ర్యాలీగా మెదక్ తరలి వెళ్లారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మనోహరాబాద్ మహిపాల్ రెడ్డి, నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రాజిరెడ్డి మోహన్ నాయక్ జంగారై సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యాదవరావు, శివకుమార్, రమేష్ గౌడ్, రాజాసింగ్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌ను సర్కిల్‌గా ఏర్పాటు చేయాలి


**జవహర్ నగర్, జనవరి 5, ప్రజాస్వరం :**

జవహర్ నగర్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేసి మల్కాజ్గిరి జోన్ ఏర్పాటు చేసిన అధికారులు జవహర్ నగర్ ను సర్కిల్ గా ఏర్పాటు చేయాలని బిజెపి నాయకుడు రంగుల శంకర్ అన్నారు. సోమవారం బాలాజీ నగర్ లో మీడియాతో మాట్లాడుతూ ..కీసర సర్కిల్ ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని మాత్రం జవహర్ నగర్ లో ఏర్పాటు చేయాలన్నారు. జవహర్ నగర్ ను రెండు డివిజన్లుగా అంటే చంద్రపురి కాలని, జవహర్ డివిజన్ గా చేసి జిహెచ్ఎంసి లో కలపడాన్ని స్వాగతిస్తున్నాం కానీ మున్సిపల్ కార్యాలయం లేకుండా ప్రతి ఒక్క సమస్యకు కీసరకు సర్కిల్ 20 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందన్నారు. దాదాపు 3 లక్షల మంది జనాభా జవహర్ నగర్ లో నివసిస్తున్నారు. అధిక సమస్యలు అభివృద్ధి పనులు అనేటివి ఇక్కడి నుండే ప్రారంభమవుతాయి.మల్కాజ్గిరి జోన్ లో కీసర డివిజన్,చంద్రపురి కాలనీ డివిజన్, జవహర్ నగర్ డివిజన్ యాప్రాల్ డివిజన్, దమ్మాయిగూ డివిజన్, షామీర్పేట్ డివిజన్ ఉన్నాయి ఇవన్నీటికి సెంటర్ జవహర్ నగర్ అందుబాటులో ఉంటుందని అధికారులు గమనించాలని ఆయన అన్నారు.

## ఎంపీడీవో, ఎమ్మార్వోకు సన్మానం

**గజ్వేల్/ వర్గల్, ప్రజాస్వరం :**

మండల స్థాయి అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించినట్లు గ్రామ సర్పంచ్ గణేష్, ఉప సర్పంచ్ లక్ష్మి, కొండల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీఓ, ఎమ్మార్వో కు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి కోసం మీ వంతు సహకారాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు






## ఓటరు జాబితా.. తప్పుల తడక

- బీఆర్ఎస్ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ చారి

**తూప్రాన్, జనవరి5 (ప్రజాస్వరం) :**



తూప్రాన్ మున్సిపల్ ఓటర్ల జాబితా వార్డుల వారీగా పూర్తిగా గందరగోళంగా ఉందని, వివిధ గ్రామాల ఓటర్లను మున్సిపల్ లో చేర్చారని, గజ్వేల్ R&R కాలనీ వారివి కూడా తూప్రాన్ మున్సిపల్ లో నమోదు అయ్యాయని ఓటర్ల జాబితా మునుపటి కన్నా పెరగటం పై సందేహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు పూర్తిగా వార్డు వారీగా పరిశీలన చేయాల్సిందేనని నిలదీశారు. ఒక వార్డులో ఉండాలసిన ఓటర్లు ఇంకో వార్డులో కలిపారని వాపోయారు. కొందరి నాయకుల దిశా నిర్దేశం ప్రకారమే ఓటర్ల జాబితా గల్లంతు చేసారని, వార్డులో ఓటర్లు పెరగటం సందేహంగా ఉందని అధికారులను మున్సిపల్ అధ్యక్షులు సతీష్ చారీ డిమాండ్ చేసారు. ఇప్పటికయినా అధికారులు ప్రజల పిర్యాదుల మేరకు పూర్తి పరిశీలన చేసి వార్డులో ఓటర్ల నమోదు క్షుణ్ణంగ నమోదు చేయాలనీ డిమాండ్ చేసారు.

# రోడ్డు గుంతలు పూడ్చిన సర్పంచ్

- ప్రజల ఇబ్బందుల చూసి చలించి
- దాతృత్వం చాటుకున్న తిర్మలాపూర్ సర్పంచ్

**దౌల్తాబాద్ జనవరి 5( ప్రజాస్వరం) :**

రోడ్డు గుంతలమయంగా మారి ద్వి చక్ర వాహనాలు సైతం వెళ్ళడానికి ఇబ్బందిగా మారడంతో, గ్రామస్తుల ఇబ్బంది చూసి చలించి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామ నూతన సర్పంచ్ బండారు లాలు హైమద్ నగర్‌తిర్మలాపూర్ గ్రామాల మధ్య రోడ్డు మట్టి పోయించి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. హైమద్ నగర్ తిర్మలాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం తో రెండు సంవత్సరాలనుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దింతో నూతన సర్పంచ్ గా ఎన్నికైన బండారు లాలు రోడ్డు మరమ్మత్తు కోసం ముందుకొచ్చాడు. గుంతలలో మట్టి పోయించి రోడ్డు చదును చేయించారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు యాదగిరి, నరేష్, నాయకులు నర్సింలు పాల్గొన్నారు.



## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్

**మెదక్, జనవరి 05 (ప్రజా స్వరం) :**

పేకాట స్థావరం పైన టాస్క్ ఫోర్స్ పోలీసులు, పాపన్నపేట పోలీస్ సిబ్బంది కలిసి జూదంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ క్రమంలో పాపన్నపేట్ మండలం లింగాయ పల్లి గ్రామంలో ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది. వారిలో దాదిగారి కృష్ణ గౌడ్, పుట్టి బాగయ్య, వగ్గు యాదయ్య, మెగావత్ కిషన్, నీరుడి లక్ష్మణ్ ఉన్నారు. అదేవిధంగా పేకాటలో పాల్గొని పరారైన వ్యక్తులు గుండమ్మ సాయిలు, పుట్టి బండాల సత్యనారాయణ, బెస్త వెంకటేశం, బుద్ధి సాయమ్మ, కర్రె సాయమ్మ సాయిలు, కోలా ధన్సింగ్ ఉన్నారు. జూదం ఆడుతున్న ప్రదేశం నుంచి 26,183 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. కష్టపడానిదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని సూచించారు.

# ప్రజావాణి మరింత బలోపేతం

- ప్రజావాణి బలోపేతం కోసం నోడల్ అధికారి నియమిస్తాం
- 47 దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, జనవరి 05 (ప్రజా స్వరం) :**

ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం రేగోడు మండలంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రత్యేక అధికారిని నియమిస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేగోడు ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 47 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు. జిల్లాలోని ప్రతి మండల పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉన్న కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, ఆయా దరఖాస్తులు ఏ అధికారి స్థాయిలో ఉన్నాయో తెలిపే సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తుందని, ముఖ్యమంత్రి తో కలెక్టర్ల కు జరిగిన ముఖ్య సమావేశంలో మండల స్థాయిలో ప్రజా సమస్యల కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారమే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దాని బలోపేతం కోసం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజల సమర్పించే ఫిర్యాదుల్లో రెండు రకాల ఫిర్యాదులు ఉంటాయని అందులో సమస్యల కోసం ఫిర్యాదులు, సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు వీటిని వేరువేరుగా పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రేగోడు ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని వారం పది రోజుల్లో పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాత పూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అదితూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు. రేగోడు మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని గ్రామస్తుల విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దత్తారెడ్డి, ఎంపీడీవో సీతారామమ్మ, మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో రెండు దరఖాస్తులు

**నార్సింగి జనవరి 05 (ప్రజా స్వరం) :**

కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజావాణి కార్యక్రమం కోసం ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా అన్ని మండలాలలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించిన ప్రకారం సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రేస్ బాయి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి సోమవారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మండల పరిధి గ్రామాల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని, మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని, తమ పరిధిలోని సమస్యలు త్వరిత గతంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. పెద్ద సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పరిష్కరించ బడతాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కార సౌలభ్యం కోసం మండల తహశీల్దార్ కార్యాలయాలలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని, సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళాల్సిన అవసరం లేదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో నార్సింగి మండలం నుంచి రెవెన్యూ కు సంబంధించిన రెండు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సృజన, ఎంపిడిఓ ప్రీతి రెడ్డి, ప్రభుత్వ వైద్యధికారి రవి కుమార్, పశువుల వైద్యులు సుధాకర్ దేశ్ ముఖ్, మిషన్ భగీరథ ఈఈ స్వప్న, అంగన్వాడీ సూపర్ వైజర్ రాజేశ్వర్ గౌడ్, ఎపిఓ రాజేశ్వర్ గౌడ్, ఇరిగేషన్ ఎఈ సాయి కిరణ్, ఎఓ భరత్ కుమార్, ఆర్ఐ శ్రీధర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా

# మహేందర్ సింగ్ ఎన్నిక

**నార్సింగి, జనవరి 05 (ప్రజా స్వరం) :**

నార్సింగి మండల పరిధిలోని శంఖాపూర్ తాండా యువ సర్పంచ్ నేనావత్ మహేందర్ సింగ్ మరో మైలు రాయిని అందుకున్నారు. 29 ఏళ్ల ఈ యువ సర్పంచ్ బరిలో తొలిసారి నిలిచి మంచి మెజారిటీ తో గెలిచి తొలి మెట్టు అధిగమించి, అనంతరం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అది సాధించిన అనతి కాలంలోనే సర్పంచ్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా కాంగ్రెస్ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా స్థానాన్ని అందుకున్నారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్ష ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం మెదక్ పట్టణం లోని వెంకటేశ్వర గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఆవుల గోపాల్ రెడ్డి, గ్రామం జంగరాయి, ఉపాధ్యక్షుడిగా నార్సింగి మండల శంఖాపూర్ గ్రామ సర్పంచ్ నేనావత్ మహేందర్ సింగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ సింగ్ మీడియా తో మాట్లాడుతూ తన పై నమ్మకాన్ని ఉంచి తనను ముందు సర్పంచ్ గా అనంతరం సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడిగా, మళ్ళీ ఇప్పుడు సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకాన్ని ఉంచి తనను జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ పెద్దలు మైనంపల్లి హనుమంత్ రావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సర్పంచ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చక్కటి వెంకటేష్ యాదవ్, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ హాజరు అయ్యారు.

# సేవాలాల్ జయంతికి పాతస్థలం కేటాయించాలి



- తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన తాండా నాయకులు

**నార్సింగి, జనవరి 05 (ప్రజా స్వరం) :**

తాము గత 15 సం నుంచి సేవాలాల్ జయంతి అదే స్థలంలో నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా అక్కడే నిర్వహించడానికి అనుమతులు ఇవ్వాలని పెద్ద తాండా నాయకులు బిక్యా నాయక్, నితిన్ నాయక్, సక్రూ నాయక్ తహసీల్దార్ గ్రేస్ బాయి కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్ద తాండా, చిన్న తాండా, జప్తి శివునూరు తాండా, శంఖాపూర్ తాండా, వల్లభాపూర్ తండా వాసులను గత 15 సం గా మండల కేంద్రంలో తమ ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని, అక్కడ సేవాలాల్ జెండా ఏర్పాటు చేశామని తెలిపారు. అటవీ శాఖ అధికారులు ఆ స్థలం తమకు చెందిందని అక్కడ ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ జెండా ను తొలగించారని అన్నారు. జెండా తొలగించిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని, మా ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి ఉత్సవాలను 15 ఏళ్లుగా నిర్వహిస్తున్న స్థలంలోనే నిర్వహించడానికి అనుమతులు ఇవ్వాలని పేర్కొంటూ తహసీల్దార్ గ్రేస్ బాయి కు వినతి పత్రం అందజేశామని అన్నారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.



## గ్రామ అభివృద్ధికి

# కృషి చేయాలి

- సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ యాదవ్
- జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా గోపాల్ రెడ్డి

**మెదక్, జనవరి 05 (ప్రజా స్వరం) :**

గెలిపించిన ప్రజలకు గ్రామాల అభివృద్ధి కి కృషి చేయాలని సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రం వెంకటేశ్వర గార్డెన్స్ లో జిల్లా సర్పంచ్ ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు శంకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడుగా గోపాల్ రెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన జిల్లా అధ్యక్షుడికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తో కలిసి రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శంకర్ యాదవ్ శాలువ, సర్టిఫికెట్ ఇచ్చారు. అనంతరం ముఖ్య అతిథి శంకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీ కి 5 లక్షల నుంచి 10 లక్షలు ఇవ్వనుందనీ అన్నారు. జిల్లా లోని గెలుపొందిన ప్రజా ప్రతినిధులు అయిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ లను కలిసి సమస్యలను వివరించి నిధులను ఇవ్వాలని కోరుతూ ఇచ్చిన నిధులను వినియోగించుకుని గ్రామంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ అన్నారు. సర్పంచ్ లుగా గెలుపొందిన మన పైన నమ్మకం పెట్టుకున్న గ్రామంలో ప్రజల సమస్యలను పరిష్కరించే విధానంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ప్రజలు ఇచ్చిన 5 సంవత్సరాల సమయాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కృషి చేయాలని అన్నారు.

## సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా

# సాయికుమార్ గౌడ్




**చేగుంట, జనవరి 5 ప్రజాస్వరం:**

మెదక్ జిల్లా సర్పంచుల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చేగుంట మండలం వడియారం గ్రామ సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రం లో తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సాయి కుమార్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, డిసీసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సాయి కుమార్ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సర్పంచుల హక్కుల సాధన ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు సర్పంచుల ఫోరమ్ బలంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రఫీ,చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయి కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఉపాధ్యక్షుడిగా తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని సాయి కుమార్ గౌడ్ తెలిపారు.

# ఈ నెల 10న తుది ఓటరు జాబితా విడుదల




**మెదక్ జనవరి 05 (ప్రజా స్వరం) :**

రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ జాబితా లో సవరణల కోసం షెడ్యూల్ విడుదల, ఈ నెల 1 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించి ఓటర్ల పేర్లు చిరునామా లపై అభ్యంతరాలు స్వీకరించడం జరిగింది. మెదక్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పైన అన్ని రాజకీయ పార్టీ ల నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా లో కొన్ని సవరణలు అవసరం ఉన్నాయని, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అభ్యంతరాలు అన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తుది జాబితా పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డ్రాఫ్ట్ లో ఏమైనా పొరపాట్లు ఉంటే అభ్యంతరాలు తీసుకోవడం జరిగిందని, తొందర్లోనే అభ్యంతరాలు పరిష్కరించి తుది ఓటర్ల జాబితా సిద్ధం చేసి ఈ నెల 10 న ప్రదర్శిస్తామని తెలిపారు.

# అమీన్‌పూర్ సర్కిల్‌లో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్





- **డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ పర్యటన**

**అమీన్‌పూర్, జనవరి 05(ప్రజా స్వరం) :**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో చేపట్టిన స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ డి. ప్రదీప్ కుమార్ గారు పర్యటించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్, బీరంగూడ, ఆర్.సి.పురం, భారతి నగర్, బొల్లారం డివిజన్లలోని ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ పోల్స్ పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి శుభ్రత పనులు చేపట్టారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.అలాగే పరిసర ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ వెంకటరమణ, కార్యాలయ సిబ్బంది, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వార్డుల పునర్విభజనలో అన్యాయం



**గజ్వేల్, జనవరి 05 ప్రజాస్వరం :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వార్డుల పునర్విభజనలో పూర్తి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి సంతోష్ సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శివాలయం కాలనీ వాసులు పాత 17వ వార్డు సభ్యులతో కలిసి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి సంతోష్ మాట్లాడుతూ, గతంలో శివాలయం కాలనీ 17వ వార్డు రెండు వార్డులలో కలవడం వల్ల అభివృద్ధికి ఆమేడ దూరంలో ఉందని ఇప్పుడు అది కాస్త 6 వ వార్డ్, 13వ వార్డు, 17వ వార్డు అంటూ కాలనీ విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరిగిందని దయచేసి అధికారులు ఏదో ఒక వార్డులో శివాలయం కాలనీని ఏర్పాటు చేయాలని, వార్డుల పునర్విభజనలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో వివిధ వార్డుల్లో కూడా సరియైన పద్ధతిలో విభజన జరగలేదని మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో 12 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గుంటుకు రాజు, నాయకులు పాత రాజు, మహిపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మస్తాన్ వల్లీ, వెంకటేశ్వర్లు, నాగరాజు, రజనీ కాంత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వార్డుల పునర్విభజనలో ఆర్అండ్ఆర్ కాలనీకి అన్యాయం

**గజ్వేల్, జనవరి 05 ప్రజాస్వరం :**

గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ దామరంచ ప్రతాపరెడ్డి సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజలతో కలిసి వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ దామరంచ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని మున్సిపల్ లో వార్డుల పునర్విభజనలో భాగంగా మా ఆర్ అండ్ ఆర్ కాలనీ ఓటర్లు వివిధ వార్డుల్లో కలిపారని ఎవరు ఏ వార్డులో ఉన్నారో అయోమయంగా ఉన్నారని ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రత్యేకంగా ఓటర్ల జాబితా తయారు చేసి మాకు ప్రత్యేకంగా వార్డులు కేటాయించాలని ఇప్పుడు 6 వార్డులు కేటాయించడం సంతోషంగా ఉందని కానీ ఆ 6 వార్డులు మా గ్రామాల వారికి చెందే విధంగా చూడాలని అధికారులకు విన్నవించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కొలిచెలిమి స్వామి, బాలకిషన్, నర్సింలు, పురుషోత్తం రెడ్డి, జహంగీర్, శ్రీనివాస్, కనక గౌడ్, తిప్పారమ్ కనకయ్య, నాగరాజు, పరుశురాం, ఈ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్‌గా మారినా.. అధికారుల తీరు మారలేదు

- **కాలనీ వాసులపై రామ్‌కి దోస హోటల్ యాజమాన్యం దౌర్జన్యం**

**అమీన్‌పూర్, జనవరి 05 (ప్రజా స్వరం) :**






మున్సిపల్ నుంచి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా మారినా అధికారుల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీరంగూడ నుంచి కృష్ణా రెడ్డి పేట్ వందఫీట్ల రోడ్డు పక్కన ఉన్న రామ్ కి దోస హోటల్ యాజమాన్యం సమీపంలోని సిద్ధి వినాయక కాలనీ వాసులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హోటల్ వెనుక వైపు ఉన్న కాలనీలో నివసిస్తున్న ప్రజలు, హోటల్ నుంచి వస్తున్న వ్యర్థాలు, డ్రైనేజీ నీరు, పనివాళ్ల గోల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సమస్యపై ఎన్నిసార్లు హోటల్ యజమాని రమేష్ను కలిసి విన్నవించినా, తనకు ఉన్న పలుకుబడితో కాలనీ వాసులను బెదిరిస్తున్నాడని ఆరోపించారు. "అధికారులు నేను చెప్పినట్టే వింటారు... ప్రతి ఒక్కరికి మామూలు ఇస్తున్నాను. కావాలంటే నా ఫోన్ పే చెక్ చేయండి" అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితిపై ఇప్పటికే జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు హోటల్ ముందు మాత్రమే కాకుండా, వెనుక వైపు కాలనీ ప్రాంతాన్ని పరిశీలించి రామ్ కి దోస హోటల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

## మైనార్టీల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్**

**మెదక్, జనవరి 05 (ప్రజా స్వరం) :**



తెలంగాణ రాష్ట్రంలోని మైనార్టీల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం రెండు కీలక పథకాలను పునఃప్రారంభించిందని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ సాబ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను వివరించారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన: వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అవివాహిత మహిళలు తమ సొంత వ్యాపారం ప్రారంభించుకోవడానికి 50 వేల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. మోపెడ్ వాహనాల పంపిణీ ఫకీర్, దూదేకుల వర్గాల వారికి జీవనోపాధి కోసం మోపెడ్ వాహనం కొనుగోలుకు 1 లక్ష రాయితీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారందరూ ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. తక్కువ సమయంలోనే ఈ అవకాశం ముగుస్తుందని మైనార్టీ సోదరీసోదరులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## సర్పంచ్, ఉప సర్పంచులను సన్మానించిన విశ్రాంత ఉద్యోగులు



**చిన్న శంకరంపేట, జనవరి 5 (ప్రజా స్వరం) :**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గౌస్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ భానుప్రసాద్లను షాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గౌస్ మాట్లాడుతూ పలు సమస్యలను ఆయన దృష్టి తీసుకుపోయారు విశ్రాంత ఉద్యోగుల సంఘానికి సహకరించాలని ఆయన కోరారు, సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భాను ప్రసాద్ లను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తానని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు విద్యాసాగర్ మండల అధ్యక్షులు గౌస్, ఎల్లబోయిన యాదగిరి, తుమ్మ విశ్వనాథం. వెంకట్ రాములు, గాండ్ల శ్రీ రాములు, ఈరు నాయక్, కిష్టయ్య, రాణి, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ ప్రవంతి రాజేందర్ గుప్తా

**రామాయంపేట, 05 (ప్రజా స్వరం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన స్రవంతి రాజేందర్ గుప్త ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం గ్రామం నుండి కార్యకర్తలతో తరలి వెళ్ళిన సర్పంచ్ దంపతులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి మైనంపల్లి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చే పట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో. టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గడిల నగేష్, కంలియా నాయక్, కాట్రియాల సిద్ధ రాములు, ఎల్లం, రాగిశెట్టి సంజు, విట్టల్, కంది విట్టల్ రెడ్డి, కొప్పుల భూషణం, మద్ది షాములు, బైగరి నాగరాజు, హంసరాజు, మద్దూరి శంకర్, మైలారం రమేష్, గౌరీ రాజు, మద్ది శ్యాములు, కమ్మరి రవి, అలీ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చీకటిలో 23, 24 వార్డులు

- బస్తీని వెలుగులోకి తీసుకురావాలి
- మున్సిపల్ కమిషనర్‌కి బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ ఫిర్యాదు

**మెదక్, జనవరి 05 (ప్రజా స్వరం) :**

చీకటిలో ఉన్న బస్తీలను వెలుగులోకి తీసుకురావాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ మెదక్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పట్టణంలోని ముత్యాలమ్మ దేవాలయం సమీపంలో కూడలి వద్ద 24 వార్డ్, 23 వార్డు మధ్యలో ఉన్న ఐమాక్స్ లైట్ నిరుపయోగంగా ఉండటం జరిగిందన్నారు. గతంలోని కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం జరిగిందని అన్నారు. రాత్రి వేళలో ఆడవాళ్లు వెళ్తున్నప్పుడు కొందరు ఆకతాయిలు వేధించడం, రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో చిన్న పిల్లలకి ప్రమాదాలు జరుగుతున్నాయని, చీకటి వలన దొంగతనాలు పాల్పడుతున్నారని అన్నారు. ఐమాక్స్లైట్ ని వెంటనే మరమ్మతులు చేయించి చీకటిలో ఉన్న బస్తీ ని వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న కల్యాణ మహోత్సవం

- హాజరైన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు
- ఘన స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు

**మెదక్, జనవరి 05 (ప్రజా స్వరం) :**



మెదక్ జిల్లా కేంద్రం నవాబ్ పేట శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవాబ్ పేట గొల్ల కురుమ సంఘ సభ్యులు, కాలనీవాసులు ఈ జాతర పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఆయన అన్నారు. మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్యం గౌడ్, నవాబ్ పేట గొల్ల కురుమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.





# బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గాలు



**చేగుంట, జనవరి 5 (ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా చేగుంటలో ఆర్ఓ బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా ఏర్పడే ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు వడియారం మైనంపల్లి ఫంక్షన్ హాల్ లో అధికారులు ప్రజాప్రతినిధుల తో కలిసి నిర్వహించిన కోఆర్డినేషన్ మీటింగ్ లో సోమవారం ప్రత్యామ్నాయ మార్గాలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వాహనాల రాకపోకల కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఖరారు చేశారు.ఈ మేరకు ద్విచక్ర వాహనాలు వడియారం గ్రామం నుంచి, ఫోర్ వీలర్లు మరియు బస్సులు నార్సింగి మిర్జాపల్లి మార్గం నుంచి ప్రయాణించాల్సిందిగా నిర్ణయించారు. అలాగే లారీలు రామాయంపేట-మెదక్ మార్గం ద్వారా వెళ్లాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి చిన్న శంకరంపేట మండలానికి వచ్చే భారీ వాహనాలు నర్సాపూర్-కౌడిపల్లి మార్గం మీదుగా రావాలని సూచించారు .ఈ అంశంపై నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశంలో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, డీఎస్పీ నరేందర్ గౌడ్, సిఐ వెంకటరాజా గౌడ్ ఆర్ & బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణు, డి ఈ నాగరాజు, ఏఈ విజయ సారథి, రైల్వే ఏఈ తమీర్, జగదీష్ బాబు, పాల్గొని ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వడియారం, చేగుంట, పోలంపల్లి, రెడ్డిపల్లి గ్రామాల సర్పంచులు పాల్గొని తమ గ్రామాల పరిధిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, సూచనలను వివరించారు.అదే విధంగా చేగుంట, చిన్న శంకరంపేట మండలాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు పాల్గొని అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్ణయాలను అమలు చేస్తామని తెలిపారు.బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు వాహనదారులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలనే వినియోగించాలని అధికారులు కోరారు. ప్రజల సహకారం ఉంటే నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతాయని వారు తెలిపారు.





# టీజీవో సేవలు అమోఘం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, జనవరి 05 (ప్రజా స్వరం) :**

మెదక్ కలెక్టర్ కార్యాలయంలో టీజీవో యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జాయింట్ కలెక్టర్ నగేష్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీజీవో అధ్యక్షులు విట్టల్ సెక్రెటరీ నాగభూషణం ట్రెజరర్ శ్రీనివాస్, అసోసియేట్స్ ప్రెసిడెంట్ ఎల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ వేణు, జాయింట్ సెక్రెటరీ నాగరాజు, ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్, ఆఫీస్ సెక్రటరీ బాల్ రెడ్డి, డిపిఆర్ఓ రామకృష్ణ రాజు, లింగేశ్వర్ వారితో పాటు వివిధ శాఖలకు చెందిన హెచ్వోడీస్ దేవకుమార్, ఎల్లయ్య, శ్రీనివాస్, అనిల్ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మంచిగా పని చేసి ముందు వరుసలో మెదక్ జిల్లాను తీసుకెళ్లాలని ఆదేశాలు చేశారు.





# సఫాయి కార్మికులకు దుప్పట్ల పంపిణీ



**చిన్న శంకరంపేట, జనవరి 5 (ప్రజా స్వరం) :**

చందంపేట గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులకు వాసవి క్లబ్ నాయకుడు నాగరాజు సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. పంచాయతీ ఆవరణలో సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. చలి తీవ్రత దృష్ట్యా కార్మికులకు అండగా నిలిచిన వాసవి క్లబ్ సేవలను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మ, వార్డు సభ్యులు భూపాల్, రామకృష్ణ, స్వామి, గౌతమి, లావణ్య, మౌనిక పాల్గొన్నారు.




# నట్టల నివారణ మందు పంపిణీ

- గొర్రెలకు మందు పంపిణీ చేస్తున్న సర్పంచ్

**గజ్వేల్/ కొండపాక, జనవరి 05 ప్రజాస్వరం :**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్ వెంకటేష్, పశువైద్యాధికారి లతో కలిసి జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రతి సంవత్సరం ఈ మందులు పంపిణీ చేస్తారని, రైతులు తమ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి పశువైద్యాధికారి సలహాలు తీసుకోవాలని సర్పంచ్ తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999